

పటేల్‌గూడ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, వేదికపై అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి, నాయకులు


వేదికపై సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు

# పటాన్‌చెరు.. ప్రభంజనం

- సభా ప్రాంగణాన్ని హెలిక్యాప్టర్‌తో చుట్టేసిన సీఎం కేసీఆర్
- కరతాల ధ్వనుల మధ్య సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

## పటాన్‌చెరు ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్‌సక్సెస్... వేలాదిమంది జనంతో కిక్కిరిసిన సభా ప్రాంగణం

**ఎన్నికల ప్రచారంలో భాగంగా** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. పటాన్‌చెరు పట్టణంతోపాటు అన్ని మండలాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. సభలో కళాకారులు పాడిన 'గులాబీల జెండలే రామక్క' పాటకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజల్లో ఉత్తేజం నింపింది. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌తో సభా ప్రాంగణాన్ని చుట్టేయగా.. బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు జై తెలంగాణ, జై బీఆర్ఎస్ అంటూ నినాదాలతో సభ మార్మోగింది. సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ సరిగ్గా 5.22 గంటలకు ల్యాండ్ అయ్యింది. అక్కడి నుంచి సభా ప్రాంగణానికి 5.33 గంటలకు చేరుకొని, 5.43 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రారంభించి 6.05 గంటలకు ముగించారు.

*– పటాన్‌చెరు, న్యూస్ నెట్‌వర్క్, నవంబర్ 23*


మాట్లాడుతున్న అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి


వేదికపై సీఎం కేసీఆర్‌తో మహిళా ప్రజాప్రతినిధులు


సభలో అభిమాన నేతల ఫ్లెక్సీలు ప్రదర్శిస్తున్న మహిళలు


పటేల్‌గూడ సభలో బీఆర్ఎస్ జెండాలతో జేజేలు పలుకుతున్న ప్రజలు


అభిమాన నేతను చూసిన ఆనంద క్షణాన...


పటేల్‌గూడ సభకు భారీగా తరలివస్తున్న ప్రజలు






అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేషజనం